REGD. NO. A-18 ఏడ్రిప్రతి 0-20 న. పై. 25-10-63 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 43



"కామరాజులాగే శ్రీ సంజీవరెడ్డి ఎదురులేని నాయకుడు అనిపించుకోవాలని చూస్తున్నారు." —ఒక అధికారవర్గ కాంగ్రెస్ నాయకుని ప్రకటన.

# క్రొత్తరిటర్నింగ్ ఆఫీసరు అధ్వర్యంలో ఎన్నికలు

## సంజీవయ్యప్రకటన కల్పించిన ఆశలు శాస్త్రి రాకతో పటాపంచలు!

### ప్రత్యర్థివర్గాన్ని సామరస్యంతో దగ్గరకు చేర్చుకోవడమా? లేక రూపుమాపడమా? ముఖ్యమంత్రి ప్రకటన భావమేమిటి?

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, హైదరాబాదుకు ఎందుకొచ్చినట్లు? కాంగ్రెస్ వర్కర్ల సభలో వారు చెప్పినదానినిబట్టి, ఆంధ్రకాంగ్రెస్ వివాదాల పరిష్కారంతో వారికెలాంటి సంబంధంలేదు. ఆ కార్యమంతా పూర్తిగా రక్షణమంత్రి శ్రీ చవాణ్‌కు వదలిపెట్టబడింది. అందువల్ల శ్రీ శాస్త్రిగారి రాకకు, ఆంధ్ర కాంగ్రెస్ వ్యవహారాలకు సంబంధంలేదనే అనుకోవలసి వుంటుంది. బహుశా వారి రాకకు కారణం స్వామి రామానంద తీర్థ షష్టిపూర్తి మహోత్సవం అయివుండవచ్చు. అందులో వారు పాల్గొన్నారుగూడా.



పరిష్కారంతో సంబంధంలేకపోయినా, శ్రీ లాల్‌బహదూర్ రాకవల్ల ఆంధ్ర కాంగ్రెసుకు సంబంధించి కొన్ని విషయాలు వెల్లడి యయినాయి.

1) ఆంధ్ర కాంగ్రెస్‌లోని వుభయ వర్గాలమధ్య సామరస్య పరిష్కారం సాధ్యంగాదు.

2) సాధ్యమయినంత త్వరలో ఎన్నికలు నిర్వహింప బడుతవి.

3) ప్రదేశ్ కాంగ్రెస్ రిటర్నింగ్ ఆఫీసరుగా తులసీదాస్ జాధవ్ వుండరు; వారి స్థానంలో మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ మాండ్లాయ్‌గాని, వారి స్థాయిలోని నాయకుడుగాని నియమింపబడతారు.

శ్రీ లాల్‌బహదూర్‌గారి ఈ ప్రకటన మంత్రివర్గీయులకు మంచి వుత్సాహాన్ని; మాజీమంత్రి వర్గీయులకు తీరని ఆశాభంగాన్ని కల్గిస్తాయి. ఎందువల్లనంటే ఏ పరిస్థితుల్లోను పి ఆర్ ఓగా జాధవ్ వుండగూడదనేది అధికారవర్గంవారి పట్టుదల. అందులో వారు విజయులయ్యారు. గోల్‌మాల్ జేసే పద్ధతిలోగాక, ఒక గ్రూపును ప్రత్యేకంగా అభిమానించని ఏ వ్యక్తియైనా ఎన్నికలకు తాముసిద్ధమేనని వీరు ప్రకటించారుగూడా. ఎన్నికల నిర్వహణాధికారిగా శ్రీ గోపాలరెడ్డిగారుండే పక్షంలో తమకు సమ్మతమేనని గూడా వారు ప్రకటించారు. అందువల్ల మంత్రి వర్గీయులకు శ్రీ శాస్త్రిగారి రాక, వారి వుపన్యాసంలో వెల్లడియైన విషయాలు సంతోష హేతువులే. అదిగాక పి ఆర్ ఓగా జాధవ్ వుండరని ముఖ్యమంత్రి ఢిల్లీనుండి రాగానే ప్రకటించడం, వెంటనే కాంగ్రెస్ అధ్యక్షుడు దానిని ఖండించడం, ఈ వాతావరణంలో అగ్రనాయకులైన శ్రీ శాస్త్రి, శ్రీ సంజీవరెడ్డి చెప్పినది సత్యమని దాటడం,

—తరువాత 12.వ పేజీలో

# గుంటూరు మునిసిపల్ ఎన్నికలలో

## కాంగ్రెస్ వుభయవర్గాల సమైక్యత!

గుంటూరు ఎండలకు ప్రసిద్ధి. అలాగే రాజకీయాలలోగూడ ఆ వేడితనం, వాడితనం గోచరిస్తూనేవుంటుంది. పంచాయతీ రాజకీయాలుమొదలు ప్రపంచ రాజకీయాలవరకు గుంటూరుజిల్లానాయకుల ప్రసక్తి వుంటూనేవుంటుంది. రాష్ట్రస్థాయిలోగాని, అఖిలభారతస్థాయిలోగాని ఏ పార్టీలో ఏ మూలలం పుట్టినా, దానిబీజం గుంటూరు మండలంలోనే వేయబడుతుంది. అట్టి గుంటూరులో మూడు సంవత్సరాల అనంతరం మున్సిపల్ ఎన్నికల కోలాహలం ప్రారంభమైంది.

1957 లో గుంటూరు మున్సిపాలిటీకి ఎన్నికలు జరిగినై. 1960 మే 30 తేదీతో దాని కాలదోషం తీరిపోయింది. గత 3 సంవత్సరములుగా అది స్పెషల్ ఆఫీసరు పరిపాలనలో వుంటూవచ్చింది.

ఈ సారి జరుగుతున్న ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ పేరుతో పోటీచేయాలని కొంత తతంగం నడిపినా స్థానిక నాయకులమధ్య అభిప్రాయభేదాలవలన "ఎవరికి వారే యమునాతీరే" అన్న సూక్తితో స్వతంత్రంగానే నామినేషన్ల దాఖలు చేశారు—

ఈ పురపాలక సంఘానికి 36 స్థానాలున్నవి. 32 వార్డులు–36 స్థానాలు (హరిజన, 2 మహిళల స్థానములతో)

ఈనెల 9 వ తేదీతో ఆరంభమై 11 వ తేదీతో ముగిసిన నామినేషన్ల స్వీకరణ గడువులో 36 స్థానాలకు 152 మంది నామినేషన్లు దాఖలు చేశారు.

'శీలానంద్'

గుంటూరు మున్సిపల్ రాజకీయాలకు పితామహులనదగిన శ్రీ నడింపల్లి నరసింహారావు పంతులుగారు ఈ ఎన్నికలలో పోటీ చేయకపోవడం ఒక ప్రత్యేక విశేషంగా ప్రకాశితం కావిస్తోంది. వారి ప్రత్యర్థివర్గం వారు ఎన్నికలలో పాల్గొనక పోవడం వలన కొంత హర్షాన్ని పొందినా లోలో

—తరువాత 6 వ పేజీలో

దశారా – దీపావళికి శుభాకాంక్షలు

★

ఉమా గోల్డు కవరింగు జ్యూయలరి

★

మావద్ద ప్రఖ్యాతిగాంచిన "ఉమా" వారి 22 క్యారట్ల బంగారు రేకుతో కప్పబడిన అన్నివిధములైన నగలు కంపెనీవారి క్యాట్లాగు రేట్లతో లభించును. ఈ నగలకు 2 సంII, 5 సంII గ్యారంటీ యివ్వబడును. ఇతర గోల్డు కవరింగు పోయినరోజుల నగలను మాకు చేసి కొత్తనగలను తీసుకోవచ్చును.

స్టాకిస్టు :-


ప్రొ. కె. శేషయ్యశెట్టి,

లక్ష్మీ గోల్డు కవరింగు జ్యూయలరి అండ్ లేడీస్ ఫ్యాన్సీ సెంటరు,

ట్రంకురోడ్డు, ముమునాసుబ్రిం…, నెల్లూరు.

నెల్లూరువాసులకు

ఒక అపూర్వ అవకాశం



అధునాతన యంత్ర పరికరములతో మీ శిల్కు–వులన్ వస్త్రములను డ్రై క్లీను మరియు ఆవిరి ఇస్త్రీతో నాణ్యముగా తయారుచేసి మిమ్ము అందముగా వుంచుటకు

"స్నో వైట్" వచ్చినది.

మామూలు గుడ్డలుగూడ పదిరోజుల కొకసారి ఉతికి యివ్వబడును.

ఒక్కసారి యిచ్చి చూడండి!

నెల్లూరు స్నో వైట్

ఎలెక్ట్రికల్ డ్రై క్లీనర్సు,

కాపువీధి — నెల్లూరు

